


మనం
కడప | అన్నమయ్య

## టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడికి ఘన సత్కారం



సిద్ధవటం ఏప్రిల్ 17(మనం న్యూస్) తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులైన టిడిపి సీనియర్ నేత బాలిశెట్టి హరి ప్రసాద్‌కు టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. గురువారం కడపలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తా రాజు. గోపిశెట్టి నాగరాజు. గంధం ప్రసాద్. నాగేంద్ర. సాయి. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.









# ప్రజా దర్బార్ ద్వారా సమస్యలు పరిష్కారం

### తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట. ఏప్రిల్ 17(మనం న్యూస్) : ప్రజా దర్బార్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలపై నేరుగా చమర్తి జగన్ మోహన్ రాజు వినుతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా వినేందుకు, వెంటనే పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకు ఈప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్ళుగా భావించి సమన్వయంతో పాలన సాగిస్తున్నామని తెలియజేశారు. భూ సమస్యలు, వీటితోపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపా యాలు, సామాజిక పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, తాగునీటి సమస్యలపై తదితర అంశాలపై వినతులు అందాయన్నారు. వీలైనంతవరకు సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రకార్యదర్శి డాక్టర్ సి.సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్యానాయుడు, సొసైటీ చైర్మన్ ములగూరు సుబ్రహ్మణ్యం నాయుడు,ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్,మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ చంగల్‌రాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జీవీ. సుబ్బరాజు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,ఒంటిమిట్ట సీనియర్ నాయకులు ఎస్వి రమణ,మండల క్లస్టర్ ఇన్చార్జ్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు నాయుడు, సీనియర్ నాయకులు దాసరి కళాధర్, పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

### తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

### వైకాపా అరాచకాలను ఎండగట్టతాం - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు


### పార్టీ బలోపేతమే లక్ష్యంగా చమర్తి దిశా నిర్దేశం



సిద్దవటం ఏప్రిల్ 17(మనం న్యూస్): గత వైకాపా ప్రభుత్వంలో వైసిపి నాయకులు పాల్పడిన భూ అక్రమాలను,అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. శుక్రవారం సిద్ధవటం మండలంలో పర్యటిస్తూ స్థానిక పార్టీ కార్యాల యం నందు సిద్ధవటం మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి చమర్తి జగన్‌మోహన్‌రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైకాపా అరాచకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తలు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని,కార్యకర్తకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన అండగా ఉంటానని చమర్తి హామీ ఇచ్చారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ మోహన్ రాజు సూచించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు అంతా కలిసికట్టుగా పనిచేయాలని,పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాల్సిందేనని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని చమర్తి హెచ్చరించారు. అంతకుముందు ఇటీవల రాష్ట్ర కమిటీలో నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన శనివారపు మోహన్‌రెడ్డిని అభినందించి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్/ రాష్ట్ర కమిటీ సభ్యులు/పార్లమెంట్ కమిటీ సభ్యులు /మండల పార్టీ అధ్యక్షులు/ సింగల్ విండో చైర్మన్లు/ ఆలయ చైర్మన్లు /ప్రధాన కార్యదర్శి/ మండల క్లస్టర్ ఇన్చార్జ్లు/ యూనిట్ ఇన్చార్జులు / గ్రామ అధ్యక్షులు/బూత్ కన్వీనర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ప్రజాదర్బార్‌లో ప్రజల వినతులు స్వీకరించిన టీడీపి ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి

**ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల సమస్యలపై స్పందించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ముక్కా రూపానంద రెడ్డి**

రైల్వే కోడూరు, ఏప్రిల్ 17,మనంన్యూస్: రైల్వే కోడూరు పట్టణం రాఘవరాజుపురం లోని టిడిపి కార్యాలయంలో శుక్ర వారం ప్రజా దర్బార్ కార్యక్రమం ను రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యాలయానికి విచ్చేసి తమ సమస్యలు, వినతిపత్రాలను సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ముక్కా రూపానంద రెడ్డి వాటిపై తక్షణ స్పందన చూపుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఆదేశాలు జారీ చేయగా, సమయం పట్టే అంశాలపై పూర్తి వివరాలు సేకరించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని త్వరిత గతిన పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యత అని, ప్రతి వినతిని సమగ్రంగా పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ముక్కా రూపానందరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# ప్రభుత్వ స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

## మండల తాసిల్దార్ ఆకుల తిరుమలబాబు




సిద్ధవటం ఏప్రిల్ 17(మనం న్యూస్): ప్రభుత్వ స్థలాలు అన్యా క్రాంతాలు చేసిన ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేస్తామని సిద్ధవటం మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ ప్రభుత్వ రెవెన్యూ డీకేటి పొలాలు, స్థలాలు అన్యాక్రాంతాలు చేసిన ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని పెద్దపల్లి రెవిన్యూ సర్వేనెంబర్,870/3 నందు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిత చేసిన ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని మరి కొన్ని ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వ రెవెన్యూ డికెటి పొలాలు ఆక్రమిత చేస్తే కఠినమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తావని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## హరిప్రసాద్‌ను సత్కరించిన మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుదా మురళి



సిద్దవటం ఏప్రిల్ 17(మనం న్యూస్): టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరిప్రసాద్ ని సిద్దవటం మండలం మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి శుక్రవారం కడప హరి టవర్స్ లో హరిప్రసాద్ కార్యాలయంలో కలసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుధా మురళి మాట్లాడుతూ పార్టీ కోసం కష్ట పడిన హరిప్రసాద్ గారికి జాతీయ స్దాయి పదవిలో స్దానం దక్కడం చాలా సంతోషంగా వుందని నిన్న ఎన్నుకున్న రాష్ట్ర స్దాయి పార్టీ కమిటీ లో కష్టపడినవారిని గుర్తించి పదవులు ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడు గారికి లోకేష్ గార్లకే దక్కుతుందని ఈ సందర్భంగా పదవులు అలంకరించిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియ చేశారు.


## మహిళల భద్రత అవగాహన కార్యక్రమంలో సీఐ సి.చంద్రశేఖర్




రైల్వేకోడూరు, ఏప్రిల్ 18, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణంలో శుక్రవారం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు మరియు రేణిగుంట డిఎస్పి పర్యవేక్షణలో రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సి చంద్రశేఖర్ మరియు ఎస్సై వి లక్ష్మి ప్రసాద్ రెడ్డి మరియు వారి సిబ్బంది కలిసి కోడూరు మండల పరిధిలోని సమతా నగర్ నందు మహిళల భద్రత పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మహిళల పైన జరిగే నేరాల పైన, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాల పైన మరియు మాదక ద్రవ్యాల వినియోగం పైన వాటి దుష్ప్రభావాల పైన, సైబర్ నేరాల పైన, రోడ్ యాక్సిడెంట్ల పైన అవగాహన కల్పించడమైంది. ఈ అవగాహన కార్యక్రమం లో కోడూరు డాక్టర్ శ్రీనిజ, అడ్వకేట్ రెడ్డయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మి దేవి, ఐసిడిఎస్ స్టాఫ్ యశోద, వెంకట లక్ష్మమ్మలు హాజరై అవగాహన కల్పించారు.

## ఏపియస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

కడప ఏప్రిల్ 17(మనం న్యూస్): కడప డిపో వ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిస్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కడప డిపో కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి కడప డిపో ఎదుట రిలేనిరాహారదీక్షలలో యస్.రాజేశ్వరి, పి.ఆదిలక్ష్మి, యల్.నాగేశ్వరావు కండక్టర్‌లు దీక్షలలో కూర్చున్నారు ఈ యొక్క కార్యక్రమంలో కడప రీజినల్ అధ్యక్షులు పి నాగముని జోనల్ అసిస్టెంట్ సెక్రటరీ సుబ్బారావు కడప డిపో కార్యదర్శి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ పియస్ ఖాన్,మల్లేష్, గ్యారేజ్ కార్యదర్శి రాయుడు, ఎన్వీ కుమార్ , వరదా రెడ్డి, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# అపరిశుభ్రతకు నిలయంగా ఎం.రాచపల్లి పాఠశాల

**పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించి విష సర్పాల నుండి విద్యార్థులను కాపాడండి కలెక్టర్**

**కబ్జాదారుల నుండి మా పాఠశాలను కాపాడండి ఎమ్మెల్యే, ఇంచార్జ్ కు, ఎం.రాచపల్లి గ్రామస్తులు విజ్ఞప్తి**

చిట్వేలి ఏప్రిల్ 17 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని మైలపల్లి పంచాయతీ ఎం.రాచపల్లి పాఠశాల కబ్జాదారులకు నిలయమైంది. ప్రతి గ్రామంలో ఎవరైనా గ్రామస్తులు పాఠశాలను స్థలాన్ని ఎలా అభివృద్ధి చేసుకుందాం అని అనుకుంటారు. కానీ దీనికి విరుద్ధంగా మండలంలోని ఎం.రాచపల్లి గ్రామంలో పాఠశాల స్థలాన్ని కొంతమంది కబ్జా చేశారు. మరికొందరు పాఠశాల స్థలం ఇంకొంచెం మిగిలి ఉండగా ఆ స్థలాన్ని కూడా కబ్జా చేయడానికి వ్యూహాలు పన్నుతున్నారు. ఎవరి బలగం వారు ఉపయోగించి కన్నతల్లి లాంటి పాఠశాలను కబ్జా చేయడానికి పూనుకున్నారు. జిల్లా కలెక్టర్ గారు, ఎమ్మెల్యే గారు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గారు, మండల అధికారులు, ఎం.రాచపల్లి పాఠశాల స్థలం పైన విచారించి చర్యలు తీసుకోకుంటే పాఠశాల స్థలాన్ని పూర్తిగా కబ్జా చేయడానికి కబ్జాదారులు రడీగా ఉన్నారు. అలాగే పాఠశాల అపరిశుభ్రతకు నిలియంగా మారింది.



పాఠశాల చుట్టుపక్కల ఆవరణంలో కబ్జాదారులు మాభూమి మాభూమి అంటూ చుట్టుపక్కల ఏ అభివృద్ధి పనినీ చేయకుండా అడ్డుపడుతున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల చుట్టుపక్కల అపరిశుభ్రతకు నిలయంగా ఉందని బడి చుట్టూ పెద్ద ఎత్తున పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో పిల్లలు స్కూల్‌కి వచ్చేటప్పుడు, అలాగే బయట నడిచేటప్పుడు భయం భయంగా ఉండాల్సి వస్తుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని పాఠశాల స్థలాన్ని రక్షించి, వెంటనే పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించి విద్యార్థులకు విష సర్పాల నుండి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఎం.రాచపల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను, ఎమ్మెల్యే ను, టిడిపి ఇన్చార్జ్ ను కోరుతున్నారు.

# ఉత్కంఠ భరితంగా బహిరంగ వేలం పాట

**కూటమి నేతల పోటాపోటీతో గ్రామపంచాయతీ కి అధిక లాభం - చరిత్రలో ఎన్నడు లేని విధంగా 42 లక్షల63 వేలకు సాగిన వేలం పాట**

ముద్దనూరు, ఏప్రిల్ 17, (మనంన్యూస్): మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో జంతువధశాల, మార్కెట్‌కు వచ్చు వాహనాల గేటు వసుళ్ళ కొరకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అధికారులు బహిరంగ వేలం పాట నిర్వహించి హెచ్చు పాడిన వారికి గేటు వసూలు చేసుకోవడానికి అర్హత కల్పించేవారు. అదే పద్ధతిలో 2026-2027 సంవత్సరానికి అధికారులు బహిరంగ వేలంపాటను శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ భవనంలో బహిరంగ వేలం పాట ప్రొసీడింగ్ అధికారి (డి ఎల్ పి ఓ).నూర్జహాన్, ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, పంచాయతీ అధికారుల మధ్యన శుక్రవారం నిర్వహించరు. వేలంపాట మొదటి నుంచే కూటమి నేతల మధ్యనే పోటీ రసవత్తరంగా సాగి గ్రామపంచాయతీలో వసూళ్ల కన్నా అధికంగా వేలం పాట హెచ్చుపోవడంతో ఇద్దరు కూటమి నేతలు తగ్గకుండా ఒకరికి ఒకరు ఎక్కువ వేలం పాటలో పాడుతూ ఉండడంతో అధికారులు సమయం వృధా అవుతుందని గ్రహించి నిర్ణయిత సమయం బహిరంగ వేలంలో పాల్గొన్న వారికి కేటాయించి సమయం లోపల ఎవరు ఎక్కువ బహిరంగ వేలంపాట పాడితే వారికే కేటాయించడంతో భూపేష్ వర్గానికి చెందిన రామాంజనేయులు 42 లక్షల 63000 హెచ్చు పాట పాడి మార్కెట్ గేటు వసూళ్లను సొంతం చేసుకున్నట్లు





డిఎల్‌పిఓ నూర్జహాన్ తెలిపారు. పట్టణం లోకి వచ్చు వాహనాలకు లోడింగ్ అన్లోడింగ్ వాహనా లకు పంచాయతీ అధికారులు సూచించిన మేరకే గేటు వసూలు చేయాలని గ్రామపంచాయతీ సూచించిన కన్నా ఎక్కువ వసూళ్లు చేస్తే వారి వేలం పాటను గ్రామ పంచాయతీ అధికారులు ఎప్పుడైనా రద్దు చేసే అధికారం ఉందని హెచ్చరించారు. అనంతరం జంతు వధశలకు నిర్వహించిన బహిరంగ వేలం పాటలో 12 లక్షల 77వేలకు హెచ్చు వేలం పాట పాడి చెల్లుబోయిన శుభ రత్నమ్మ దక్కించుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సీఐ నగేష్ బాబు, కొండాపురం సీఐ రాజా, ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాటలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా గ్రామపంచాయతీ సమీపంలోని దుకాణాలను మూసి వేయించి బయట వ్యక్తులు వేలంపాట సమీపంలోకి రాకుండా బార్కెట్లు ఏర్పాటుచేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. గ్రామ పంచాయతీకి ఎన్నడు లేని విధంగా ఇంత పెద్ద మొత్తం లో బహిరంగ వేలం పాటలో నిధులు రావడంతో గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజల హర్షం వ్యక్తపరిచారు. నాయకుల మధ్య విభేదాలతో పంచాయతీ అభివృద్ధి పథంలో నడు స్తుందని ప్రజలలో చర్చ నడుస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహులు డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి,తాళ్ల పొద్దుటూరు ఎస్ఐ మంజునాథ, పోలీసులు పాల్గొన్నారు.

## దేవతా విగ్రహాన్ని ధ్వంసం చేసి మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు





పుల్లంపేట ఏప్రిల్ 17 మనం న్యూస్ తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం లోని అబ్బాయి రాజుపేట తిరువరం అరుంధతి వాడ గ్రామంలో ఎద్దుల మల్లికార్జున గురువారం సాయంత్రం సుమారు 5:50 గంటలకు సమయంలో గ్రామస్తులందరూ చూస్తుండగానే గ్రామదేవత గంగమ్మ తల్లి విగ్రహాన్ని ఒక పెద్ద రాయితో పగలగొట్టాడు ఈ విషయంపై గ్రామస్తులందరము భక్తితో పూజించే అమ్మవారి విగ్రహాన్ని ఎందుకు పగల కొట్టావని ప్రశ్నించగా మా బాసరపేట చెట్టి పాస్టర్ మరియు పుల్లంపేట చర్చి పాస్టర్ ఏసుక్రీస్తును మాత్రమే నమ్మమని ఏసుక్రీస్తుని నమ్మకుండా విగ్రహాలను పూజిస్తే నరకానికి పోతారని మరియు విగ్రహాలను ధ్వంసం చేస్తేనే పరలోకంలో ఉన్న ప్రభువు దగ్గరకు వెళ్తారు అని గట్టిగా అరుస్తూ గ్రామస్తులను దేవి దేవతలను దూషించాడు ఇది పక్కా పథకం ప్రకారం జరిగినట్లు మాకు అనుమానంగా ఉంది కావున ఈ విగ్రహ ధ్వంసానికి పాల్పడిన పెద్దల మల్లికార్జున పైన దీని వెనుక కుట్ర చేసిన బాకరాపేట చర్చి పాస్టర్ పుల్లంపేట చర్చి పాస్టర్ పైన తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పుల్లంపేట ఎస్సై గారిని ఆశ్రయించారు గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా ఇదేవిధంగా దేవాలయం ధ్వజస్తంభం ధ్వంసం చేసినప్పుడు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్తులందరూ చందాలు వేసుకొని ధ్వజస్తంభం మరల ఏర్పాటు చేసుకొని బూతులు చేసుకుంటున్నామన్నారు మరలా ఇప్పుడు ఈ విధంగా చేయడంతో ఈ ప్రభుత్వంలో న్యాయం జరగాలని గ్రామస్తులు కోరారు ఈ విషయంపై పుల్లంపేట పోలీసు వారు కేసు నమోదు చేసి ముద్దాయిని స్టేషన్కు తీసుకుని వచ్చి వారు విచారిస్తున్నారు.

## గంగమ్మ విగ్రహ ధ్వంసం ఘటనలో నిందితుడికి 14 రోజుల రిమాండ్

**పోలీసులపై తిరగబడిన రౌడీషీటర్‌కు 14 రోజుల రిమాండ్**

**తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కఠిన చర్యలు**

పుల్లంపేట ఏఫ్రిల్ 17(మనం న్యూస్):

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. నిన్నటి దినం అనగా 16.04.2026న పుల్లంపేట మండలం అప్పయ్యరాజుపేటలోని పెరియవరం గ్రామంలో గంగమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఎద్దుల మల్లికార్జున (వయస్సు 40 సంవత్సరాలు) అనే వ్యక్తిపై పుల్లంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ఈ రోజు అతన్ని రాజంపేట గౌరవ జీఖీజవీ కోర్టు ముందు హాజరు పరచగా, కోర్టు వారు అతనికి 14రోజుల రిమాండ్ విధించారు.

అదేవిధంగా, 16.04.2026న పెనగలూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చి పోలీసులపై తిరగబడిన లంకయ్యగారి హరికృష్ణ (వయస్సు 24 సంవత్సరాలు), రౌడీ షీటర్‌పై కేసు నమోదు చేసి, అతన్ని కూడా రాజంపేట గౌరవ జీఖీజవీ కోర్టు ముందు హాజరు పరచగా, కోర్టు వారు అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు. జిల్లాలో శాంతిభద్రతలను భంగం చేసే, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసే లేదా పోలీసుల విధుల్లో అంతరాయం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.